


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 6 మార్చి 2025 9 పేజీలు






## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో

# బీజేపీ ఘన విజయం



- బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు సంబరాల్లో బీజేపీ శ్రేణులు
- ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే
- ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ స్థానంలో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో బీజేపి అభ్యర్థి అంజిరెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5494 ఓట్లతో విజయం సాధించారు .మొదటి ప్రాధాన్యతలో విజేత తేలకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన కౌంటింగ్ లో మూడవ స్థానంలో ఉన్న ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన ఓట్లలో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఎక్కువ ఓట్లు కైవసం చేసుకోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజేతగా ప్రకటించారు.అన్ని బ్యాలెట్ బాక్స్ లలోని మొత్తం బ్యాలెట్ పేపర్లు 252029 ఉండగా...మొత్తం చెల్లిన ఓట్లు - 223343, మొత్తం చెల్లని ఓట్లు - 28686 ఉన్నాయి.దీనితో గెలవడానికి కోటా నిర్ధారణ ఓట్లు 1,11,672గా నిర్ణయించబడ్డాయి. అయితే మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బీజేపి అభ్యర్థి అంజిరెడ్డికి 75675, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 70565, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60419 ఓట్లు వచ్చాయి.అయితే నిర్ధారిత కోటా ఓట్లు ఎవరికీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభించి రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కించారు.ఇందులో భాగంగా పోటీలో ఉన్న మొత్తం 54 మంది అభ్యర్థుల్లో అత్యల్ప ఓట్లు సాధించిన అభ్యర్థులను ముందుగా ఎలిమినేట్ చేశారు.మొదటి ప్రాధాన్యత ఓట్ల తో పాటు 53 మంది ఎలిమినేషన్ అనంతరం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73,644, బిఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు. చివరకు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లలో సైతం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజార్టీ సాధించారు. బిజెపికి 18,507 ఓట్లు రాదా కాంగ్రెస్ పార్టీకి 17,554 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు హరికృష్ణకి సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లల్లో వచ్చిన ఆదిక్యతను కలుపుకొని బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 5,494 ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారని ప్రకటించారు.

## మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 28 పరీక్షా కేంద్రాలలో 7522 మంది విద్యార్థులకు గాను 7280 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. జనరల్ కోరుట్లకు సంబందించిన విద్యార్థులు 6474 కు గాను 6322 మంది విద్యార్థులు హాజరయ్యారు. కోరుట్ల నుండి ఒకేషనల్ విద్యార్థులు (మిగతా 2లో



## ఏసీబికి చిక్కిన ఎస్ఐ

**- రూ. 5వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై శంకర్**

**సూర్య కోరుట్ల**

నిందితునికి ఓ కేసు విషయంలో నోటీసులు ఇవ్వకుండా ఉండడానికి, పట్టుబడిన సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు గాను సదరు నిందితుని దగ్గర లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు కోరుట్లలో విధులు నిర్వహిస్తున్న 3వ ఎస్సై రుపావత్ శంకర్ బుధవారం పట్టుబడ్డాడు. ఏసీబి డీఎస్పీ వి.వి.రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్ అనే వ్యక్తి గత నెల 21న పేకాట ఆడుతూ పోలీసులకు (మిగతా 2లో



# వ్యర్థాలతో వేస్టు టూ వండర్ పార్కును అభివృద్ధి చేసేందుకు కార్యచరణ

## - కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డిల్లీ, హైదరాబాద్ తరహాలో వ్యర్థాలతో వేస్టు టూ వండర్ పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నగర సుంధరీకరణ నేపథ్యంలో బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులతొ కలిసి నగరంలో పర్యటించారు. నగరంలోని అల్కపురి పార్కు, శ్రీనగర్ పార్కుతొ పాటు నగరపాలక సంస్థ పలు పార్కు స్థలలాను సందర్శించి... వేస్టు వండర్ పార్కు అభివృద్ధి కోసం స్థల పరిశీలన చేశారు. చెడిపోయిన వస్తువుల వ్యర్థాలతో పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. వేస్టు టూ వండర్ పార్కు అభివృద్ధి కోసం స్థలం ఎంపిక చేసి ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. నగరంలోని బొమ్మకల్ ప్లై ఓవర్ వంతెనను సందర్శించి... అందమైన చిత్రాలు, బొమ్మలతో వాల్ పేయింట్ చేసేందుకు చర్యలు తీస్కోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... చెడిపోయిన వివిధ రకాల వస్తువుల వ్యర్థాలతో " వేస్టు టూ వండర్ " పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. పార్కు సుంధరీకరణ కు సంబంధించి పలు పార్కులు, పార్కు స్థలాను సందర్శించామని తెలిపారు. త్వరలోనే పార్కులను ఎంపిక చేసి వేస్టు టూ వండర్ పార్కు ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వేస్టు టూ వండర్ పార్కులో అరుదైన జంతువులు,



పక్షులు, రకరకాల శిల్పాలు, ప్రాముఖ్యతను తెలియజేసే వివిధ రకాల ఆకృతులను వ్యర్థాలతో ఏర్పాటు చేసి పార్కును అహ్లాదంగా మార్చడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే పార్కు ఏర్పాటుకు సంబంధించి చర్యలు తీస్కోని... ప్రజలకు వేస్టు టూ వండర్ పార్కును అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అంతే కాకుండా బొమ్మకల్ ప్లైఓవర్ వంతెనకు అందమైన చిత్రాలు, బొమ్మలతో వాల్ పేయింటింగ్ చేసేందుకు అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.









# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే

## - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించి ఒదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజ మంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు .కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యు యేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం అని అన్నారు. మొన్న ఛాంపియన్ ట్రోఫిలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకు న్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహు ల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు.బీజేపీని ఓడించేం దుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూల ంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళ్లుమన్పించారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారు.మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలుపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్దికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళ్లు, తిన్న లాఠీదెబ్బలను గుర్తు చేసుకున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు చేసుకుని ఓటరు మహాశయులు ఓటేసి ఆశీర్వదించారు అని అన్నారు.వారి నమ్మకాన్ని నిలబెడతాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతున్నం. ఇకనైనా కాంగ్రెస్ దిగిరావాలి. రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి అని అన్నారు.అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించింది. ఒక వర్గానికి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్ ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్ కు గుణపాఠం చెబుదాం. అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపినిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకటైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది.ఇప్పుడు కాంగ్రెస్ కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి. బీజేపీ దమ్మేందో చూపిస్తాం అని అన్నారు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

(మొదటి పేజి తరువాయి)

1048 కి గాను 958 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఏసీబికి చిక్కిన ఎస్ఐ

(మొదటి పేజి తరువాయి)

దొరికాడు. ఇట్టి కేసులో శ్రీనివాస్‌కు నోటీసులు ఇవ్వకుండా ఉండడానికి, ఆ సమయంలో దొరికిన సెల్ ఫోన్, ఇతర సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు కోరుట్ల 3వ ఎస్సై రుపావత్ శంకర్ రూ. 5వేల లంచం అడిగాడు. దీంతో బాధితుడు ఏసీబి అధికారులను శ్రీనివాస్ ఆశ్రయించాడు. ఏసీబి అధికారులు ట్రాప్ చేసి 3వ ఎస్సై శంకర్ ను పట్టుకున్నారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై శంకర్ ను కరీంనగర్ కోర్టుకు తరలించినట్లు ఏసీబి డీఎస్పీ రమణ మూర్తి తెలిపారు.

# ఇటుక బట్టిలో ఒరిస్సా కార్మికుడు మృతి

**సూర్య -పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ శివారు లోని ఇటుక బట్టిలో ఒరిస్సా కార్మికుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బసంత్ నగర్ ఎస్ఐ స్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రం బర్గర్ఘ్ జిల్లా బిజ్ పాలి గ్రామానికి చెందిన పప్పుల నిశంత్ గత 4నెలల క్రితం ఏ ఎన్ ఆర్ ఇటుకబట్టిలో పని చేయడానికి వచ్చాడు. రోజు వారిలా పని చేస్తుండగా ఎండ తీవ్రత పెరిగి మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. జ్యోతి బంది చోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి తెలిపారు.

# నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి

## - డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రత తో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, విభాగాది. పతులు రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్ధన రెడ్డి, ఐలయ్య, ఉదయ్ హరిజన్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఠాణా ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం స్థానిక పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్? స్టేషన్? పరిసరాలు, స్టేషన్? నిర్వహణ, పోలీసుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 6 మార్చి 2025




# మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించాలి

### - మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య డిమాండ్ చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు నిలబడ్డ స్థానాల్లో వారిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




పార్టీలకతీతంగా మున్నూరు కాపు సమాజం అభివృద్ధికి మద్దతు తెలియజేయా లన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్లూరు చందన, పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు అగ్గి రాముడు, జిల్లా ప్రచార కార్య దర్శి బండారి బాల్ రెడ్డి తోపాటు వివిధ మండలాల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ గౌటే గణేష్ ఎన్నిక

### - కొత్తపల్లి వాసి ఉన్నత స్థానానికి ఎదగడంపై గ్రామస్తుల హర్షం

**సూర్య గంభీరావుపేట**

శివసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ఇందులో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ఉపాధ్యక్షులు కేశవ్ గుప్త.అవినాష్ జైస్వాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ పుస శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గణేష్ గౌటే ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో అన్ని డివిజన్లకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కమిటీలను వేసి హైదరాబాద్ మహానగరంలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. డాక్టర్ గణేష్ గౌటే మాట్లాడుతూ నాపై



నమ్మకం ఉంచి హైదరాబాద్ అధ్యక్షునిగా నియమించిన జాతీయ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే జాతీయ యువసేన అధ్యక్షుడు ఆదిత్య థాకరే రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ సుదర్శన్ శ్రీనివాసకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తెలంగాణలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట నాయకులు కార్యకర్తలు అందరూ పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. తమ గ్రామ వాసికి శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమించినందుకు కొత్తపెల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి దశ నుంచి ఎన్నో ఆటు పోట్లను తట్టుకొని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా,సర్పంచ్ గా సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా కూడా పోటీ చేశారు.కొత్తపల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి శిలాజినగర్ వరకు డబుల్ రోడ్డు కోసంధర్నాలు, నిరసనలు పాదయాత్రలు కూడా చేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు నడిచి నేడు అంచలంచెలుగా ఎదిగి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు కొత్తపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఠాకూర్ వికాస్ శింగ్, కరణ్, సూర్యవంశి, పాండు మహేష్, శ్రీనివాస్, చెందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలకు ప్రధాన కారణం మాజీ మంత్రి కేటీఆర్

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె. ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకుడు జె. ప్రవీ ణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా ప్రసిడెంట్ తోట అగయ్య ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా గత తొమ్మిది సంవత్సరాల పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం పైనెట్టి వాళ్ల పాపాలను కడుక్కునే ప్రయత్నం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. తంగళ్ళపల్లి మండలంలో రైతులు పడుతున్న కష్టాలకు ప్రధాన కారణం కేటీ రామారావు.9 సంవత్సరాలు అధికారంలో ఉండి నీటిపారుదల రంగంలో తంగళ్ళపల్లి మండలానికి నిర్వీర్యం చేసి రైతులను ఆగం చేసింది కేటీఆర్ పక్కనున్న నియోజకవర్గంలో హరీష్ రావు ప్రతి గ్రామానికి, ప్రతి ఎకరానికి నీరు పారే విధంగా రంగనాయక సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటి పంపకాన్ని చేపడుతూ అక్కడి రైతులను మీ బావ సుభిక్షంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు.మంత్రిగా కేటీఆర్ ఉండి రంగనాయక సాగర్ ద్వారా జక్కాపూర్



మీదుగా జిల్లెల్ల,దేశాయిపల్లి, మల్లాపూర్,సారంపెల్లి, అంకిరెడ్డిపల్లి, ఓగులాపూర్, మరి ఇంకో దిక్కుగా జిల్లెల్ల వ్యవసాయ కళాశాల పక్కనుండి చిన్న లింగాపూర్, రామచంద్రాపూర్,బాలమల్లు పల్లె,నరసింహులపల్లె,బస్వాపూర్,అంకుసాపూర్,లక్ష్మీపూర్ మీదుగా కెనాల్ ను 9వ ప్యాకేజీగా ఇచ్చి ఆ కాలువలు పూర్తి చేస్తే ఈరోజు ఈ పరిస్థితి ఉండేది కాదు.గత 15,20 రోజుల నుండి రైతుల పంటలు ఎండిపోతుంటే సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అధికారులకు మానిటరింగ్ చేస్తూ, స్థానికంగా నాయకత్వాన్ని సమన్వయం చేసుకుంటూ కాలువలు లేకున్నా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయడం జరిగింది.రైతులను కాపాడే ప్రయత్నం చేస్తున్న తరుణంలో హుటాహుటిన తను చేయలేని పనులను, తన తప్పులను కప్పిపుచ్చుకుంటూ నీళ్లు విడుదల చేయకపోతే ధర్నా చేస్తా,కార్యాలయాలు ముట్టడిస్తా అని చెప్పడం కేటీఆర్ కు సిగ్గుచేటు, తంగళ్ళపల్లి, సిరిసిల్ల రైతులకు క్షమాపణ చెప్పాలి, రైతుల పట్ల అవగాహన లేకుండా ఏ గ్రామంలో ఏ చెరువులో ఉన్నాయో ఏ చెరువు నింపుతే ఏ గ్రామ ప్రజల పంటలుకు అందు తాయో తెలియకుండా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నీకు సంబంధం లేని, మీ పార్టీ చేసిన దోపిడీ విషయం ప్రజలందరికీ తెలుసు. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రెస్ మీట్ పెట్టి కేటి రామారావుకు వత్తాసు పలుకుతున్నారు. ఇప్పటివరకు ఒక కాల్వనైన పూర్తి చేశారా అని చెప్పి స్థానిక నాయకత్వాన్ని అడుగుతున్నాం. ఖబర్దార్ తోట ఆగయ్య కాంగ్రెస్ నాయకుల పై అవాకులు చేవాకులు పేలుతే సహించేది లేదు టు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో నీళ్లు విడుదల చేయక పోతే రైతులతో ఆందోళన

### - ఎండిపోయిన పంట పొలాలు పరిశీలన
### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**సూర్య గంభీరావుపేట**



రెండు రోజుల్లో పెద్ద కాలువకు నీళ్లు విడుదల చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల నాయకులు రైతులతో కలిసి మండల కేంద్రంలోని సింగసముద్రం పెద్ద కాలువను సందర్శించారు. పెద్ద కాలువ కింద దాదాపు 1500 ఎకరాల పంట పొలాలు నీళ్లు రాక ఎండిపోయే దశకు చేరుకున్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని, రైతులు ఆందోళన చెందుతుండడంతో నీటి సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. రెండు రోజులకు ఒకసారి అయినా కాలువకు నీటి విడుదల చేయాలని లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమేష్, నాయకులు విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**సూర్య బోయినపల్లి**



జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ కోరం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. అక్కడ బాలింతలకు, పిల్లలకు జరుగుచున్న ఇమినైజేషన్ సెషన్ కేంద్రాన్ని పరిశీలించి ఏఎన్ఎం శ్యామల ఆశా వర్కర్లకు తగు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలించినారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి సరైన టైంలో పిల్లలకు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించినారు.

# బీజేపీ నాయకుల సంబరాలు...

**సూర్య గంభీరావుపేట**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి విజయం సాధించడంతో గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగంవేయబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి, మాజి ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రాజు గౌడ్, కోడె రమేష్, తోట్ల మల్లేష్ యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సినిమా షూటింగులకు జగిత్యాల కేంద్రం కావడం అభినందనీయం

## - జగిత్యాల డిఎస్పి రఘుచందర్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంగా సినిమా షూటింగులు జరగడం శుభపరిణామమని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ అన్నారు.జగిత్యాల జిల్లా సారంగా పూర్ మండలం నగునూర్ లచ్చక్కపేటకు చెందిన ధన్ రాజ్ లెక్కల దరకత్వంలో గరుడవేగ అంజి ఫోటోగ్రఫీలో అమరావతి మూవీ మేకర్స్ అధినేత అశోక్ నిర్మాణ సారధ్యంలో నిర్మిస్తున్న “హే చికితా” సినిమా సన్నివేశాలను బుధవారం డీఎస్పీ రఘుచందర్, టౌన్ సీఐ వేణుగోపాల్‌లు తిలకించారు.జగిత్యాలలోని విరుపాక్షి గార్డెన్‌లో పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సన్నివేశాలను తెరకెక్కించారు. యూనిట్లో సినీ నటులు ఈటీవీ ప్రభాకర్ సీఐగా నటిస్తుండగా హీరో అభిరామ్, అతని స్నేహితులతో కలిసి పాల్గొన్న లొకేషన్ దర్శకులు ధన్ రాజ్, గరుడవేగా అంజి స్వీయ పర్యవేక్షణలో షూటింగ్ జరుగుతున్న తీరును తిలకించి చిత్ర యూన్టిని వారు అభినందించారు. గత కొన్ని రోజులుగా నాగునూర్, లచ్చక్కపేట, ఆలూరు తదితర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుగగా సినిమా హీరోయిన్ దివిజా ప్రభాకర్, మిగితా తారాగనం పాల్గొన్నారని ధన్ రాజ్ తెలిపారు. సినిమా లొకేషన్ లో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, సార ఆయన్స్ రెడ్డిలు పాల్గొని ధన్ రాజ్, గరుడ వేగా అంజి, నటులు అభిరామ్, ప్రభాకర్, చిత్ర యూనిటుకు అభినందనలు తెలిపారు.

# తవ్వకాల్లో బయటపడ్డ పురాతన నాణేలు

## - ఇరువై వెండి నాణాలు లభ్యం

**సూర్య పెగడపల్లి**





ఉపాధిహామీ పనుల్లో భూమి తవ్వుతుండగా పురాతన నాణేలు బయటపడ్డాయి. ఒకటి కాదు రెండు కాదు ఇరవై నాణేలు బయటపడే సరికి గుప్త నిధులుగా భావించి అధికారులకు సమాచారం అందించారు. మండలంలోని బతికేపల్లి గ్రామంలో గల పెద్ద గుట్ట ప్రాంతంలో ఉపాధిహామీ కూలీలు మట్టి తవ్వుతుండగా పురాతన నాణేలు బయట పడ్డాయి. విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఐ నాణేలను పరిశీలించగా వాటి పైన ఉన్న భాష ఉర్దూగా భావించగా, అది పర్షియన్ భాషగా గుర్తించారు. లభ్యమైన నాణేలను డీటీఓ కార్యాలయంలో అప్పజెప్పినట్లు ఆర్ఐ జమున తెలిపారు. అయితే గుప్త నిధులు దొరికాయి అనే విషయం గ్రామంలో తెలియడంతో జనాలు ఘటనా ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. దాంతో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రవి కిరణ్ ఘటనా స్థలానికి చేరుకుని ఉపాధి కూలీలు, ప్రజలతో మాట్లాడి అపోహలు నమ్మవద్దు అని సూచించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ముంజ మహేశ్వరి, కానిస్టేబుల్ సంపత్ తదితరులు ఉన్నారు.

# స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన రాష్ట్ర పిసిపి ఎన్ డి టి నోడల్ ఆఫీసర్

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న స్కానింగ్ సెంటర్ల తనిఖీ కార్యక్రమాన్ని రాష్ట్ర పీసీపీ ఎన్ డిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య శ్రీ బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డిలతో కలిసి స్కానింగ్ సెంటర్లను, ఇన్ విట్రో ఫర్టిలిటీ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్స్ లో నియమ నిబంధనలకు లోబడి పని చేయాల న్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని, రిజిస్ట్రేషన్‌లో నమోదు చేయించుకున్న డాక్టర్స్ మాత్రమే సేవలు అందించాలని సూచించారు. రికార్డులను,స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల్లో ఫారమ్ ఎఫ్‌లు సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో డేకాయ్ ఆపరేషన్ కమిటీ సభ్యులైన గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి సుధా, సఖి కోఆర్డినేటర్ లావణ్య, అశ్విని,హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన నిందితుని అరెస్ట్

## - పరారీలో మహిళా నిందితురాలు
## - వివరాలు వెల్లడించిన డిఎస్పీ

**సూర్య జగిత్యాల**





జగిత్యాల జిల్లా పరిధిలోని కోరుట్ల, ధర్మపురి, జగిత్యాలలోని పలు దేవాలయాల్లో చోరబడి విలువైన ఆభరణాలు, హుండీలలోని నగదు ఎత్తుకెళ్లిన కోరుట్ల అల్లమయ్య గుట్టకు చెందిన ఊబుధి శేఖర్ ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. మరో నిందితురాలు లక్ష్మి పరారీలో ఉంధని వివరించారు. ఈ మేరకు డిఎస్పీ కార్యాలయంలొ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నిందితులిద్దరు ఉప్పరిపేట గుడిలో, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలోని నల్ల పోచమ్మ గుడిలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. నిండితుని వద్ద నుండి రూ.50,000 నగదు, రాగి, ఇత్తడి ఆభారణాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై 8 సంవత్సరాల నుండి 25 దొంగతనం కేసులు నమోదయ్యాయని, అందువల్ల నిందితునిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేశామని డిఎస్పీ తెలిపారు. రెండు రోజుల క్రితం నర్సింగ్ కళాశాల, సబ్



రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనాలకు పాల్పడిన బాల నేరస్తుడిని కూడా పట్టుకుని జువైనల్ హోమ్‌కు తరలించామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్, ఎస్ ఐ కిరణ్‌లు పాల్గొన్నారు.

# బాలిక ఆత్మహత్యకు కారకుడికి 3 ఏళ్ల జైలు

**సూర్య జగిత్యాల**

ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 3వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా జడ్జి నిలిమా తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎట్టెం రవి (22) అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వేదించగా, మనస్తాపానికి గురైన సదరు బాలిక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఘటనలో నిందితుడిపై పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై శ్వేత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, సాక్ష్యులను విచారించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 3వేలు జరిమాన విదిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారేవరైనా శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారి వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఇట్టి కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# బాలిక మృతికి కారణమైన వ్యక్తి జైలు శిక్ష

## - మూడు వేల రూపాయల జరిమానా

**సూర్య పెగడపల్లి**

మైనర్ బాలికను వేధించి బాలిక మృతి కారణమైన వ్యక్తికి సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజరాంపల్లి గ్రామానికి చెందిన నోముల శ్రీనివాసరెడ్డి కూతురుని, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం రవి వ్యక్తి ప్రేమ పేరుతో వేధించగా, వేధింపులు తాళలేక మైనర్ బాలిక 2022 సంవత్సరంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మృతురాలు తండ్రి నోముల శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు, క్రైమ్ నెంబర్ 57/22 సెక్షన్ ప్రకారం పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు విచారణ పూర్తి చేసి సాక్షాదారాలను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ రామ కృష్ణ, పోక్సో కోర్టు న్యాయమూర్తి నీలిమ సాక్షులను విచారించి ముద్దాయి ఎట్టెం రవికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మూడువేల రూపాయలు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. కేసు పురోగతి సాధించి సరియైన సమయంలో సాక్ష్యం ప్రవేశపెట్టినందుకు కోర్టు కానిస్టేబుల్ సాగరను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో జగిత్యాల ఖిల్లా చరిత్రను వివరించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

**సూర్య జగిత్యాల**




కళాశాల ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల చరిత్ర అధ్యాపకులు సాసాల మల్లికార్జున్ పర్యవేక్షణలో బి.ఎ చరిత్ర విద్యార్థులు రూపొందించిన జగిత్యాల ఖిల్లా చరిత్ర ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా బుధవారం హైదరాబాదులోని రూసా రిసోర్స్ సెంటర్‌లో విద్యార్థుల చేత ప్రదర్శించటం జరిగింది. ఇందుకు గాను ఉన్నత కళాశాల విద్యాశాఖ జోన్ -1 ఆర్జేడి రాజేంద్ర సింగ్, జోన్-II ఆర్జేడీ యాదగిరి చేత ప్రశంసా పత్రాలు పొందటం జరిగింది. ఈ సందర్భంగా పర్యవేక్షకులు సాసాల మల్లికార్జున్ విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిజ్ఞాస కో ఆర్డినేటర్ వరప్రసాద్, ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాళ్లు ప్రమోద్, చంద్రయ్య, నీరజ, బి. సంగీత,జమునలు పాల్గొనటం జరిగింది.

# వృద్ధాశ్రమానికి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి రూ.1లక్ష విరాళం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం రిటైర్డు లైన్ ఇన్స్పెక్టర్ చింతకింది హనుమంత్ ప్రసాద్ తన పెన్షన్ నుండి 1 లక్ష రూపాయలు ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమం కొరకు విరాళం అందించారు.ఇందుకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హనుమంత్ ప్రసాద్, జమున దంపతులను అభినందించారు. ఇలాంటి ఉద్యోగులు అరుదుగా ఉంటారని, ఉద్యోగాలు చేసి జీవితంలో మంచిగా స్థిరపడిన ఉద్యోగులు ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని వృద్దులు, అనాథల సంక్షేమం కొరకు పాటుపడితే గొప్ప సంతృప్తి లభిస్తుందని ఉద్బోధించారు. ఇదే పరిపూర్ణ మానవత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, సురభి భూమరావు, సుఖేందర్ గౌడ్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ సార్ మాకొద్దు !

## -పాఠశాల కు తాళం వేసిన విద్యార్థులు

## -ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయాలని ఆందోళన



సూర్య -పెద్దపల్లి రూరల్

ఆ సార్ మాకొద్దు.... ఆయన వలన మా చదువు పూర్తి గా కోల్పోతున్నాం... అని విద్యార్థులు ఆ సార్ ను సస్పెండ్ చేయాలని పాఠశాలకు తాళం వేసి గేటు ముందు ఆందోళన చేసిన సంఘటన మండలంలోని నిట్టూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. వివరాల్లోకి వెళితే కొద్ది రోజులుగా పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న వివాదం వెలుగులోకి వచ్చింది. శంకరయ్య అనే ఉపాధ్యాయుడు క్లాసులో గుడ్ మార్నింగ్, గుడ్ ఆఫ్టర్నూన్ కు బదులు జై భీమ్ అనాలని, ఇతర ఉపాధ్యాయులపై కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతు, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని విద్యార్థులు ఆరోపించారు. గత కొద్దిరోజుల క్రితం డీఈవో కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవట్లేదని, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గొడవ మధ్యలో విద్యార్థులకు చదువు చెప్పట్లేదని, శంకరయ్య అనే ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో ఒక విద్యార్థినికి ఫోన్ చేసి నువ్వు నాకు సపోర్ట్ గా మాట్లాడాలని నీకు ఎంత డబ్బు అయినా ఇస్తానని అంటున్నాడని, అదేవిధంగా మరొక విద్యార్థిని కి ఫోన్ చేసి ఎవరైనా అడిగితే నువ్వు నాకు సపోర్ట్ గా మాట్లాడాలి లేదంటే మీ నాన్నను చంపేస్తా అని బెదిరిస్తున్నాడని, ఇతను ఏ స్కూల్లో చేసిన ఇవే గొడవలని మేము కూడా తెలుసుకున్నామని, కొద్ది రోజులలో పదో తరగతి పరీక్షలు ఉన్నాయని టీచర్ల మధ్యలో గొడవతో మేము చదవలేక పోతున్నామని వారు వాపోయారు. పదో తరగతి ఫెయిల్ అయితే అది శంకరయ్య సార్ వాళ్ళనేనని , ట్రాన్స్ఫర్ చేసిన వేరే స్కూల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది కాబట్టి శంకరయ్య సార్ ని ట్రాన్స్ఫర్ కాకుండా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీని పై శంకరయ్య ను వివరణ కోరగా టీచర్ల మధ్య గొడవలు విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు రుద్దుతున్నారని, హెచ్ఎం సహకారంతోనే ఈ ధర్నాకు విద్యార్థులు దిగారని ఆరోపించారు. తనకు ఎలాంటి సంబంధం లేకుండా తనను బయట ఇస్తున్నారని, టీచర్ల మధ్యన గొడవలు పిల్లలపైకి చూపించడం సరైనది కాదని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. శంకరయ్య ను వెంటనే సస్పెండ్ చేయాలని, డీఈవో గారికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని, శంకరయ్య సర్ పాఠశాలలో కుల వివక్షత చూపిస్తున్నారని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను జై భీమ్ అనాలని, మరియు తోటి ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్నారని, డిఇఓ గారికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవట్లేదని అందుకే మేము స్కూల్ కి తాళం వేసి ధర్నా చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం డీఈవో మాధవి, ఎస్సై లక్ష్మణరావు పాఠశాలకు చేరుకొని విద్యార్థులు మరియు టీచర్స్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

సూర్య - మానకొండూర్ :

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు 8 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోగా పరిక్షా కేంద్రం పరిధిలో గల జిరాక్స్ కేంద్రాలను,కిరాణం దుకాణాలను బంద్ చేయించారు.పరీక్షా కేంద్రం వద్ద సిఐ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థుల ను అనుమతించారు. పరిక్షా కేంద్రం వద్ద చుట్టు పక్కల పరిసారాలలో మొబైల్ ఫోన్ లను అనుమతించలేదు.తొలిరోజు విద్యార్థులు ఒక్కరు కూడా ఆలస్యంగా రాలేదు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 8 గంటలకే చేరుకున్నారు.పరీక్ష కేంద్రాల్లో వెబ్ కాస్ట్ కెమెరాలు కేంద్రాలలో ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు.ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష నిర్వహించారు.ఇంటర్ మొదటి సంవత్సరం 122 మందికి గాను 122 మంది విద్యార్థులు హాజరైనట్లు జూనియర్ కళాశాల చీఫ్ సూపర్డెంట్ కె. రాజేశ్వర్ రావు తెలిపారు. నేటితో ప్రారంభమైన పరీక్షలు 22 తేదీ వరకు కొనసాగనున్నాయి.విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి, వైద్య ,విద్యుత్, తదితర వసతులు కల్పించారు.

# జిల్లా పోలీసు జాగిలాల పనితీరు భేష్

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లాలో పోలీసు జాగిలాల పని తీరు భేష్ అని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు.జగిత్యాల పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డాగ్స్ కెన్నెల్స్ రూమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానం లో పోలీస్ శాఖ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా కలెక్టర్ పోలీస్ చే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ జగిత్యాల నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని అన్నారు.పోలీస్ జగిత్యాల ఇంతకు ముందు ఎస్సారెస్పీ క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. జగిత్యాల నేరాల నిరోధం, విచారణ భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయి అని



తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మాంటిస్సోరి సైన్స్ ఫెయిర్

సూర్య, హుజురాబాద్:



హుజురాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్ లో బుధవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ సందర్శించి పిల్లలు ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను తిలకించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో దాగివున్న సృజనాత్మకతను బయటకు తీయాలని, నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాల ప్రభావం మానవ జీవితంపై ఉందని అన్నారు. పాఠశాల గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్ పర్సన్ జోస్ నెడుంతడం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని, అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన జీఎస్ఎల్వీఎం - 3, రోబోట్ విన్యాసాలు, బ్లడ్ గ్రూప్ ఐడెంటిఫికేషన్ టెస్ట్, హైడ్రాలిక్ లిఫ్ట్, గ్లాస్ ఫర్ నైట్ బ్లైండ్ నెస్, హిమో డయాలసిస్, థర్మల్ పవర్ ప్లాంట్, లేజర్ అలారం, రేన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గీతా షాజు, డైరెక్టర్ షాజు థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు విద్యార్థులకు షీ టీం భరోసా

## - మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు నమోదు- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళలు విద్యార్థులకు రక్షణకు షీ టీం భరోసా కల్పిస్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. గడచిన నెల రోజుల్లో మహిళలపై వేధింపులకు పాల్పడ్డ ముగ్గురిపై కేసులు నమోదు చేయడంతో పాటు మరో ఐదుగురుపై పిట్టి కేసులు నమోదు చేశామని ఆయన వెల్లడించారు. జిల్లాలో మహిళల





,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా నిర్వహిం చిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలి తాలను ఇస్తున్నాయని ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగా హన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు, మహిళలు అభద్రత భావానికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీంకి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తులతో



మరింత అప్రమత్తం వుండాలని ఎస్పీ సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరెక్కడైన లైంగిక వేధింపులకు గురావుతున్నా,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురావుతున్నా మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతాయిలు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థల్లోఎవరైనా వేధించినా,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100కు గాని, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు గాని పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభం

సూర్య, హుజురాబాద్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో 813 మందికి గాను 795 మంది పరీక్షలు రాసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 284 మంది గాను 279 మంది, మైనారిటీ గురుకుల పాఠశాలలో 243 మందికి గాను 242 మంది, కాకతీయ జూనియర్ కళాశాలలో 286 మంది గాను 274 మంది పరీక్షలు రాసినట్లు ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్స్ ప్రసాద్, వేణు మాధవ్, కుమార స్వాములు తెలిపారు. గురువారం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# పోస్టల్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్



**సూర్య గంగాధర**

తపాల శాఖ అందించే సేవలు, స్కీమ్ ల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తపాల శాఖ కరీంనగర్ నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. గంగాధర మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గంగాధర, కొత్తపల్లి, రామడుగు, బోయినపల్లి సబ్ పోస్టాఫీసుల పరిధిలోని గ్రామాల బ్రాంచి పోస్టుమాస్టర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఆర్థిక చేయూతనిచ్చే అనేక స్కీమ్ లు పోస్టల్ శాఖలో అందుబాటులో ఉన్నాయని, వాటి గురించి ప్రజలకు వివరించాలని, ప్రధానంగా సుకన్య ఖాతా, మంత్లీ ఇన్ కమింగ్, టీడీ, ఆర్డీ, ఎస్బీ ఖాతాలపై వివరించాలని సూచించారు. ప్రతి ఇంటా ఎదో ఒక పోస్టల్ స్కీమ్ ఉండేలా చూడాలని కోరారు. అన్ని పథకాల్లో మన నార్త్ డివిజన్ ను ప్రథమ స్థానంలో నిలపాలని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో మెయిల్ ఓవర్ సీర్ దాది మల్లేశం, గ్రామాల బ్రాంచి పోస్టు మాస్టర్లు, అసిస్టెంట్ పోస్టు మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5341) మంది హాజరు కావాల్సి ఉండగా, (5154)మంది హాజరు కాగా,(187) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

## దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన నిందితుని అరెస్ట్

**- పరారీలో మహిళా నిందితురాలు**

**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పరిధిలోని కోరుట్ల, ధర్మపురి, జగిత్యాలలోని పలు దేవాలయాల్లో చోరబడి విలువైన ఆభరణాలు, హుండీలలోని నగదు ఎత్తుకెళ్లిన కోరుట్ల అల్లమయ్య గుట్టకు చెందిన ఊబిధి శేఖర్ ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. మరో నిందితురాలు లక్ష్మి పరారీలో ఉంధని వివరించారు. ఈ మేరకు డీఎస్పీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నిందితులిద్దరు ఉప్పరిపేట గుడిలో, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలోని నల్ల పోచమ్మ గుడిలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. నిండితుని వద్ద నుండి రూ.50,000 నగదు, రాగి, ఇత్తడి ఆభారణాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై 8 సంవత్సరాల నుండి 25 దొంగతనం కేసులు నమోదయ్యాయని, అందువల్ల నిందితునిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేశామని డీఎస్పీ తెలిపారు. రెండు రోజుల క్రితం నర్సింగ్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనాలకు పాల్పడిన బాల నేరస్తుడిని కూడా పట్టు కుని జువైనల్ హోమ్‌కు తరలించామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్, ఎస్ ఐ కిరణ్‌లు పాల్గొన్నారు.

## బాలిక ఆత్మహత్యకు కారకుడికి 3 ఏళ్ల జైలు

**సూర్య జగిత్యాల**

ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 3వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా జడ్జి నిలిమా తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎట్టెం రవి (22) అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వేదించగా, మనస్తాపానికి గురైన సదరు బాలిక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఘటనలో నిందితుడిపై పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై శ్వేత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, సాక్ష్యులను విచారించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 3వేలు జరిమాన విదిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారెవరైనా శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారి వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఇట్టి కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్దయ్య దేవుని విగ్రహం ప్రతిష్టాపన

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామం లో బుధవారం కోయ పూజారుల ఆధ్వర్యంలో లాలపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ దారులు గంగుల గుట్ట వద్ద పెద్దయ్య దేవుని విగ్రహం ను ప్రతిష్టాపించారు.

## బి ఆర్ ఎస్ నాయకులను పరామర్శించిన ప్యాక్స్ చైర్మన్

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం దొంగ తుర్తి గ్రామంలోఅనారోగ్యం తో బాధపడుతున్న పలువురిని బుధవారం మేదారం సింగల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి వైస్ చైర్మన్ రాయమల్లు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు దొంగతుర్తి గ్రామానికి చెందిన మేదారం సింగిల్ విండో డైరెక్టర్ తమ్ముడవేణి రెడ్డి హార్ట్ ప్రాబ్లమ్స్‌తో బాధపడుతుం డగా అదే గ్రామానికి చెందిన వేల్పుల రాజేశం స్ట్రోక్స్ ప్రాబ్లంతోను హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన వారిని పరామర్శించారు.అయన వెంట సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎం పి టీ సీ లు దాడి సదయ్య చొప్పరి చంద్రయ్య మాజీ ఉప సర్పంచ్ ముత్యాల చంద్రశేఖర్ బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు సంకరి ఓదెలు యాదవ సంఘం అధ్యక్షులు తమ్ముడవేణి అంజి ధర్మారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, దేవీ రమణ, వేల్పుల కుమార్, బి సీ మండల అధ్యక్షులు మూదాం శ్రావణ్, బాల్సాని తిరుపతి, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తవ్వకాల్లో బయటపడ్డ పురాతన నాణేలు

**- ఇరువై వెండి నాణాలు లభ్యం**

**సూర్య పెగడపల్లి**

ఉపాధిహామీ పనుల్లో భూమి తవ్వుతుండగా పురాతన నాణేలు బయటపడ్డాయి. ఒకటి కాదు రెండు కాదు ఇరవై నాణేలు బయటపడే సరికి గుప్త నిధులుగా భావించి అధికారులకు సమాచారం అందించారు. మండలంలోని బతికేపల్లి గ్రామంలో గల పెద్ద గుట్ట ప్రాంతంలో ఉపాధిహామీ కూలీలు మట్టి తవ్వుతుండగా పురాతన నాణేలు బయట పడ్డాయి. విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఐ నాణేలను పరిశీలించగా వాటి పైన ఉన్న భాష ఉర్దూగా భావించగా, అది పర్షియన్ భాషగా గుర్తించారు. లభ్యమైన నాణేలను డీటీఓ కార్యాలయంలో అప్పజెప్పినట్లు ఆర్ఐ జమున తెలిపారు. అయితే గుప్త నిధులు దొరికాయి అనే విషయం గ్రామంలో తెలియడంతో జనాలు ఘటనా ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. దాంతో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రవి కిరణ్ ఘటనా స్థలానికి చేరుకుని ఉపాధి కూలీలు, ప్రజలతో మాట్లాడి అపోహలు నమ్మవద్దు అని సూచించారు. ఇక్కడ పంచాయితీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ముంజ మహేశ్వరి, కానిస్టేబుల్ సంపత్ తదితరులు ఉన్నారు.

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన రాష్ట్ర పిసిపి ఎన్ డి టి నోడల్ ఆఫీసర్

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ఆరోగ్య కుటుం బ సంక్షేమ శాఖ కమి షనర్ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న స్కానింగ్ సెంటర్ల తనిఖీ కార్యక్రమాన్ని రాష్ట్ర పీసీపీ ఎన్ డిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య శ్రీ బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డిలతో కలిసి స్కానింగ్ సెంటర్లను, ఇన్ విట్రో ఫర్టిలిటీ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ హాస్పిటల్స్ లో నియమ నిబంధనలకు లోబడి పని చేయాల న్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని, రిజిస్ట్రేషన్‌లో నమోదు చేయించుకున్న డాక్టర్స్ మాత్రమే సేవలు అందించాలని సూచించారు. రికార్డులను,స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ టీ ప్రైడ్ కీపాస్ పెట్టుబడులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ టీ ప్రైడ్, టీ పాస్ పెట్టుబడి రాయితీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా పెట్టుబడుల ఉన్నతీకరణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు టీజి ఐ – పాస్ క్రింద 1370 దరఖాస్తులు రాగా, పరిశీలించి 1327 దరఖాస్తులను ఆయా శాఖల ద్వారా పరిశీలించగా 1128 దరఖాస్తులు పరిశీలించి ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ తెలిపారు. టీ ప్రైడ్ పథకం క్రింద 12 మంది ఎస్సీ లబ్ధిదారులకు 34,68,551రూ.లు, నలుగురు ఎస్టీ లకు రు.11,59,319లు పెట్టుబడి రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.లాలు నాయక్, ఎల్ డి ఏం రవికాంత్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రావణ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలిక మృతికి కారణమైన వ్యక్తి జైలు శిక్ష

**- మూడు వేల రూపాయల జరిమానా**

**సూర్య పెగడపల్లి**

మైనర్ బాలికను వేధించి బాలిక మృతి కారణమైన వ్యక్తికి సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన నోముల శ్రీనివాసరెడ్డి కూతురుని, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం రవి వ్యక్తి ప్రేమ పేరుతో వేధించగా, వేధింపులు తాళలేక మైనర్ బాలిక 2022 సంవత్సరంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మృతురాలు తండ్రి నోముల శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు, క్రైమ్ నెంబర్ 57/22 సెక్షన్ ప్రకారం పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు విచారణ పూర్తి చేసి సాక్షాదారాలను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ రామ కృష్ణ, పోక్సో కోర్టు న్యాయమూర్తి నీలిమ సాక్షులను విచారించి ముద్దాయి ఎట్టం రవికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మూడువేల రూపాయలు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. కేసు పురోగతి సాధించి సరియైన సమయంలో సాక్ష్యం ప్రవేశపెట్టినందుకు కోర్టు కానిస్టేబుల్ సాగరను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో జగిత్యాల ఖిల్లా చరిత్రను వివరించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

**సూర్య జగిత్యాల**

కళాశాల ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల చరిత్ర అధ్యాపకులు సాసాల మల్లికార్జున్ పర్యవేక్షణలో బి.ఎ చరిత్ర విద్యార్థులు రూపొందించిన జగిత్యాల ఖిల్లా చరిత్ర ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా బుధవారం హైదరాబాదులోని రూసా రిసోర్స్ సెంటర్‌లో విద్యార్థుల చేత ప్రదర్శించటం జరిగింది. ఇందుకు గాను ఉన్నత కళాశాల విద్యాశాఖ జోన్ –1 ఆర్జేడి రాజేంద్ర సింగ్, జోన్–II ఆర్జేడీ యాదగిరి చేత ప్రశంసా పత్రాలు పొందటం జరిగింది. ఈ సందర్భంగా పర్యవేక్షకులు సాసాల మల్లికార్జున్ విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిజ్ఞాస కో ఆర్డినేటర్ వరప్రసాద్, ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాళ్లు ప్రమోద్, చంద్రయ్య, నీరజ, బి. సంగీత,జమునలు పాల్గొనటం జరిగింది.

## వృద్ధాశ్రమానికి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి రూ.1లక్ష విరాళం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం రిటైర్డు లైన్ ఇన్స్పెక్టర్ చింతకింది హనుమంత్ ప్రసాద్ తన పెన్షన్ నుండి 1 లక్ష రూపాయలు ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమం కొరకు విరాళం అందించారు.ఇందుకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హనుమంత్ ప్రసాద్, జమున దంపతులను అభినందించారు. ఇలాంటి ఉద్యోగులు అరుదుగా ఉంటారని, ఉద్యోగాలు చేసి జీవితంలో మంచిగా స్థిరపడిన ఉద్యోగులు ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని వృద్ధులు, అనాథల సంక్షేమం కొరకు పాటుపడితే గొప్ప సంతృప్తి లభిస్తుందని ఉద్బోధించారు. ఇదే పరిపూర్ణ మానవత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, సురభి భూమారావు, సుఖేందర్ గౌడ్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.